# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 16 జూలై 2024 | పేజీలు : 10


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్(జూలై 15)ః వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోమవారం నాడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నగరంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలుసుకొని తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం నిధులు కోరినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తరచుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులను కలిసిన విషయం తెలిసిందే.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా కర్తవ్యం

### రైతుల కోసమే రూ. 1 కోటి రూపాయల 5ఎమ్‌వీఏ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 15 ) : రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా ప్రథమ కర్తవ్యంగా భావిస్తామని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామంలో రూ.1 కోటి రూపాయలతో 5 ఎమ్‌వీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అదే విధంగా గ్రామ పంచాయితి, సిసిరోడ్డు, స్కిల్ డెవలప్‌మెంట్ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని రైతుల వ్యవసాయ పంటలకు అవసరమయ్యే విద్యుత్ సమస్యలను పరిష్కరించెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రైతుకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు విద్యుత్ పరికరాలను పరిశీలించి విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. మిగతా 2లో

# అజయ్ విజేయుడు...

- బోడుప్పల్ మేయర్‌గా తోటకూర అజయ్ యాదవ్
- అజయ్ యాదవ్ చేతికి బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ పగ్గాలు
- సంక్షేమం అభివృద్ధే మా ప్రధాన ఎజెండా
- ఇకపై తైబజార్ వసూళ్ళు ఉండవని మేయర్ ప్రకటన
- కాంగ్రెస్ ఖాతాలోకి బోడుప్పల్ కార్పొరేషన్



మీడియాతో మాట్లాడుతున్న మేయర్ అజయ్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 15)ః బోడుప్పల్ నగర నూతన మేయర్గా తోటకూర అజయ్ యాదవ్ ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో మెజారిటీ కార్పొరేటర్లు అజయ్ యాదవ్ పేరును ప్రతిపాదించగా మేయర్గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. దీంతో ఇప్పటి వరకు మేయర్‌గా కొనసాగిన సామల బుచ్చిరెడ్డి తన పదవిని కోల్పోగా ఆ స్థానంలో నగర 6వ డివిజన్ నుంచి కార్పొరేటర్గా ప్రాతినిథ్యం వహిస్తున్న తోటకూర అజయ్ యాదవ్ నూతనంగా మేయర్ స్థానం దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గత కొన్ని నెలల క్రితం మేయర్, డిప్యూటీ మేయర్లపై ప్రతిపాదించిన అవిశ్వాసంపై రెండు వారాల క్రితం నిర్వహించిన బలనిరూపణలో మెజారిటీ కార్పొ రేటర్ల మద్దతుతో అవ లీలగా నెగ్గిన విషయం విదిత మే. ఈ నేపథ్యంలో నూతన మేయర్‌ను ఎన్నుకోవడం కోసం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించగా అజయ్ యాదవ్ కి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో నగర ప్రథమ పౌరుడి స్థానం కైవసం చేసుకున్నారు. మేయర్గా అజయ్ యాదవ్ ని నియమించాలని ముందుగానే ఓ అవగాహనకు రావడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయ్యింది. ఎన్నిక అనంతరం మేయర్ గా పదవీ భాధ్యతలు స్వీకరించారు. మిగతా 3లో

# కేసీఆర్ నాయకత్వంలో రాజేంద్రనగర్‌కి ఏంతక్కువ చేశారు

### -బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోల కార్తీక్ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 15) : శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ యువ నాయకులు పల్లోల కార్తీక్ రెడ్డి ఇటీవల రాజేంద్రనగర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజక వర్గం అభివృద్ధికి ఏం తక్కువ చేశారో ఇటీవల పార్టీ మారిన రాజేంద్రనగ్ ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్ నియోజకవర్గం ప్రజలకు చెప్పాల్సిన అవసరముందన్నారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్యేల్యేగా ప్రకాశ్ గౌడ్‌కి అవకామిచ్చారు. కేసీఆర్-కేటీఆర్ నాయకత్వంలో రాజేంద్రనగర్ దిశాదశ మారిందనే విషయం ప్రకాశ్ గౌడ్ గుర్తుపెట్టుకోవాలన్నారు. కేసీఆర్ మీకేం తక్కువ చేశారో చెప్పలని అన్నారు. నేడు కాంగ్రేస్ పాట్టీలో ఎం అభివృద్ధి చేయాలని పొయ్యారో మీరు చెప్పాలన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో కేసీఆర్ ఆద్వర్యంలో 5వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని ప్రకాశ్ గౌడ్ స్వయంగా చెప్పారన్నారు. ఇంత చేసిన పార్టీకి మోసం చేసి పోవాల్సిన అవసరమెముందన్నారు. శంషాబాద్‌లో వున్న ముఖ్యమైన సమస్య 111జీఓ దీన్ని ఎత్తివేయాలని 69జీ తెచ్చి శంషాబాద్ ప్రత్యేక రెజిడెన్సియల్ జోన్ అభివృద్ధి చేయ్యాలని ఎన్నికలల్లో చెప్పడం జరిగిందన్నారు. మరి ఇప్పుడు మీరు అధికార కాంగ్రేస్ పార్టీతో వున్నారు ఎంత తొందరగా 111జీఓని ఎత్తెస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. ఇప్పుడు మీరు ఎన్ని వేలకోట్లతో ఈ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తారో చెప్పాలన్నారు. కేసీఆర్ తెలంగాణకు అవసరంలేదా, కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి చేయలేదా అసలు ఎందుకు పారీట మారారో చెప్పాలని డిమాండ్ చేవారు. కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీల విషయంలో ఆరునెలల్లో ఘోరంగా విఫలమైందని తీవ్రంగా వ్యతిరేకమొచ్చిందని ప్రజలే కోడై కూస్తున్నారు. నమ్మిన వారిని మోసం చేస్తే ఎప్పటికైనా శపమై తగులుతుందన్నారు. 39 మంది ఎమ్యేల్యేలను కేసీఆర్ సంపూర్ణంగా నమ్మారు. నేడులంగాణలో గులాభి జండా వుండకూడదని కోన్ని ఆంధ్రా శక్తులతో పనిచేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఎవ్వరికీ అన్యాయం చేయలేదు. ప్రకాశ్ గౌడ్‌కి రాజేంద్రనగర్‌లో ఇదే చివరి సారని ప్రజలంటున్నారు. రాజేంద్రనగర్ నాయోజక వర్గంలో ప్రభూత్వ భూములను కొల్లగొట్టాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు. ఎవరోపోతే బీఆర్ఎస్‌కి ఎలాంటి ఇబ్బంది వుండదు. కొన్ని రోజులు ఇబ్బంది వున్నా అంతిమంగా బీఆర్ఎస్ పార్టీదే రాజేంద్రనగరని బీఆర్ఎస్ఎస్ నాయకులకు దీమా కల్పించారు. పార్టీకి పూర్వ వైభవం వస్తుదని ఆయన అన్నారు. కార్యకర్తలకు మనోధైర్యానిచ్చారు.

సూర్య

మంగళవారం
16 జూలై 2024

# రోడ్డుపక్కన కంపచెట్ల తొలగింపుకు దాతల తోడ్పాటే శరణ్యమా..!

▶▶ మాడ్గుల -కలకొండ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్లు ▶▶ అప్పటి సర్పంచ్ రవీందర్‌రెడ్డి కోరిక మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి లక్ష రూపాయల సొంత నిధులతో కంపచెట్ల తొలగింపు ▶▶ రెండున్నరేండ్లుగా నిర్వాహణ కొరవడి రోడ్డుకు ఇరువైపులా యధావిధిగా పెరిగిన కంపచెట్లు ▶▶ తరుచూ గాయాలకు గురవుతున్న వాహదారులు - అధికారులు స్పందించి వెంటనే కంపచెట్ల తొలగింపుకు చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 15):మాడ్గుల మండల కేంద్రం నుండి కలకొండ గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర ఉన్న బిటిరోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. దీంతో రాత్రిపూటనే కాకుండ పట్టపగలు సైతం వాహనదారులు కంపచెట్ల బారినపడి గాయాలకు గురవుతున్నారు. కాగా గత రెండున్నరేండ్ల కిందట అప్పటి కలకొండ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి గ్రామస్థులు, వాహనదారుల ఇబ్బందులను గుర్తించి రోడ్డుపక్కన ప్రమాదకరంగా మారిన కంపచెట్ల తొలగింపుకు గ్రామపంచాయతికి అనుమతించాలని మండల, డివిజనల్ అధికారులను కోరినప్పటికి అనుమతులు లభించకపోవడంతో కంపచెట్ల తొలగింపుకు తోడ్పాటునివ్వాలని ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిని ఆశ్రయించారు. దీంతో స్పందించిన ఆయన తన సొంత నిధులతో 2021 డిసెంబర్ 31న అప్పటి మాడ్గుల జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డితో కలిసి కలకొండ - మాడ్గుల రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న కంపచెట్ల తొలగింపుకు శ్రీకారం చుట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సొంత నిధులు వెచ్చించి వారం రోజుల పాటు జెసిబి సహాయంతో కంపచెట్లు తొలగించడంతో వాహనదారులు, సమీప పొలాల రైతులు, వివిధ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కాగా రెండున్నరేండ్ల కాలంగా ఈ రహదారి నిర్వాహణను పట్టించుకునేవారు కరువై కంపచెట్లు తిరిగి యధాస్థితికి చేరి ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి.ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు స్పందించి కలకొండ - మాడ్గుల రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## స్మశానవాటిక స్థలాన్ని పార్కుకు కేటాయించాలి : తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ గంధంగూడ విఘ్నేశ్వర కాలనీకి సంబంధించిన 17 గుంటల గవర్నమెంట్ స్థలం ఒక కమ్యూనిటీకి గ్రేవ్ యార్డుకు 2016 లో కలెక్టర్ అనుమతి ఇచ్చినట్లుగా తెలుపుతున్నారు. కానీ ఎటువంటి ఆదేశాలు లేవని విఘ్నేశ్వర్ నగర్ కాలనీతో పాటు స్థానికంగా ఉన్న ఐదు కాలనీవాసులు అందరూ కలిసి రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేషన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. సోమవారం విఘ్నేశ్వర కాలనీ వాసులతో కలిసి తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీజేఎంసీ బీజేపీ నాయకులు, బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్రను కలిసి వివాదస్పదమైన సర్వే నెంబర్ 86 లో గల 17 గుంటల ప్రభుత్వ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలకు వినియోగించుకునేలా పార్కును ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులకు అండగా ఉంటామని చె ప్పి భరోసా ఇచ్చారు. బీజేఎంసీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఓ వర్గానికి కొమ్ము కాయడం దారుణమని అన్నారు. ప్రజల మధ్య విధ్వేశాలు రెచ్చగొట్టేలా వ్యవహరించవద్దన్నారు. ఇప్పటికైనా వారి వ్యవహర శైలీ మార్చుకొని ప్రజలకు మేలు చేసే పనులు చపట్టాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేఎంసీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్, మహాలింగంగౌడ్, పీఎస్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్‌యాదవ్, గోపి, ప్రశాంత్‌నాయక్, కే.నరసింహ, గణేష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా కర్తవ్యం



**మొదటిపేజీ తరువాయి...** ఈ వర్షకాలంలో రైతులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో రమేష్‌కుమార్. ఎంపిఓ లాలయ్య, కృష్ణారెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, జితెందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి,జాంగీర్, లింగం గౌడ్, సయ్యద్ షాదిక్, బాబర్‌ఖాన్, గోవర్ధన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, సత్యంరెడ్డి,జాకారం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో గుర్రంగూడలో బోనాల ఉత్సవాలు

### ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్యాంసుందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 15): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి పోచమ్మ మైసమ్మ దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి బోనాల పండుగలు నిర్వహించే తేదీలను ప్రకటించారు. గుర్రం గూడా లో వచ్చే నెల నాలుగో తేదీ ఆదివారం పోచమ్మ బోనాలు 5వ తేదీ సోమవారం మరల మైసమ్మ బోనాలు చెయ్యాలని పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగా శంకర్, కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 15): తెలంగాణ షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నాగరిగారి ప్రీతమ్ పదవి బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ కార్యదర్శి బంగారు బాబు ,కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్ కుమార్ ,గిరి ముదిరాజు, తదితరులు కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## బోనాలను పురస్కరించుకొని 17 వ వార్డులో భక్తులు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు - కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 15) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో బోనాల ఉత్సవాలలో భక్తులు ఎలాంటి ఇబ్బం దులు పడకుండా చర్యలు తీసుకుం టున్నామని కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని లక్ష్మమ్మ గుడి వద్ద పెద్దగా పేరుకు పోయిన మట్టికుప్పలు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లా డుతూ.. బోనాల ఉత్సవాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, లడ్డు, గోపాల్, వార్డు సూపర్‌వైజర్ జనార్దన్‌రెడ్డి, రాహుల్ సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో తై బజార్ వేలం





1

శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 15)శంకర్పల్లి మున్సిపల్ తై బజార్ వేలంపాట రికార్డు స్థాయిలో పలికింది. సోమవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తై బజార్ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో శంకర్పల్లి కి చెందిన శోభ పెంటయ్య,రూ..15,50,000 లకు తై బజార్ వేలంలో దక్కించుకున్నారు. వేలంపాటను దక్కించుకున్న శోభ పెంటయ్యలను, మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్ శాలువా కప్పి అభినందించారు. ఇంత పెద్ద మొత్తంలో ఈ సంవత్సరం వేలంపాట రావడం అభినందనీయమని వారు అన్నారు. అంతేకాకుండా చికెన్ వేస్టేజ్ కు కూడా వేలం నిర్వహించగా గౌస్ రూ..3,90,000 లకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వక్తి ఆత్మహత్య



షాబాద్ మేజర్ న్యూస్ ( జూలై 15 ) : షాబాద్: షాబాద్ మండలంలోని మక్తగూడ గ్రామంలో సోమవారం ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. షాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మక్తగూడ గ్రామానికి చెందిన పిరంగి శ్రీశైలం తండ్రి మల్లయ్య (35సం) శనివారం రోజు మద్యం సేవించి తల్లితండ్రులతో గొడవ పడ్డాడు.సోమవారం ఉదయం సుమారుగా 11:00 గం సమయంలో పోలానికి వెళ్లి ఉరి వేసుకుని చనిపోయినట్టు తెలిపారు.అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ నాయకురాలికి ప్రజాపాలనలో దక్కే గౌరవం ఇదేనా

▶▶ గెలిచిన ఎమ్మెల్యే స్టేజి కింద...ఓడిన ఎమ్మెల్యే స్టేజి పైన

▶▶ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

▶▶ ప్రోటోకాల్ పాటించకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

▶▶ జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 15): భారతదేశ మొట్టమొదటి మహిళా హోంమంత్రి, తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి మహిళా మంత్రి,అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మూడుసార్లు మంత్రిగా సేవలందించిన సీనియర్ మహిళా నాయకురాలికి ప్రజాపాలనలో దక్కే గౌరవం ఇదేనా అని జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళా నాయకురాలు,స్థానిక ఎమ్మెల్యే పట్ల ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.సరూర్ నగర్ డివిజన్ కిల్లా మైసమ్మ దేవాలయ ఆవరణలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి స్టేజి పైన, ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి స్టేజి కింద లాంటి దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన ప్రభుత్వాలు ఇలాంటి నిరంకుశ పాలన కొనసాగించడం భావ్యం కాదన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని,ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన, సంబంధంలేని వ్యక్తులను వేదిక మీదకు పిలిచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేశారు. కానీ ఆయనకి ఆ రాజ్యాంగం విలువలు తెలియవన్నారు. ఇక్కడ పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బూతులు మాట్లాడడం తప్ప,పరిపాలన చేతకాదు అన్నారు.ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి,కానీ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాయకురాలు ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు.ఈ సంఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహిస్తూ స్థానిక శాసన సభ్యురాలైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అజయ్ విజేయుడు....



మేయర్‌ను గజ మాలతో సత్కరిస్తున్న అభిమానులు

**మొదటిపేజీ తరువాయి...**

చిరు వ్యాపారులకు బోడుప్పల్ మేయర్ ఊరట.

ఇకపై తైబజార్ వసూళ్ళు ఉండవని ప్రకటన

బోడుప్పల్లో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు మేయర్ అజయ్ యాదవ్ ఊరట కల్పించారు. ఇక నుంచి నగరంలో తైబజార్ వసూళ్ళు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. నగరంలో ప్రతి ఏటా తైబజార్ వేలం నిర్వహించి చిరు వ్యాపారుల నుంచి నిత్యం రుసుము వసూలు చేసేవారు. అయితే ఈ రుసుము చెల్లించేందుకు చిన్నాచితక వ్యాపారులు ఇబ్బందులు పడేవారు. తైబజార్ వసూళ్ళు నిలిపివేయాలని కొంతకాలంగా అభ్యర్థిస్తున్నారు. మేయర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే మీడియాతో మాట్లాడుతూ ఇకపై తైబజార్ వేలం నిర్వహించవమని, రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనతో చిరు వ్యాపారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**సంక్షేమం అభివృద్దే మా ప్రధాన ఎజెండా...**

బోడుప్పల్ బల్దియా అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ఎనలేని ప్రాధాన్యతనిస్తానని నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. మేయర్గా ఎన్నికైన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, అయితే గత బీఆర్ఎస్ పాలనలో నగరంలో ఏ మాత్రం అభివృద్ధి కొనసాగక, అసమర్ధ పాలనతో యాభై ఏళ్ళు వెనకక్కుపోయిందని దుయ్యబట్టారు. నగర అభివృద్ధి,



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అభిమానులకు అభివాదం చేస్తూ.

మౌళిక వసతుల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేక నిధులు ఇచ్చేలా ఒప్పిస్తామన్నారు. వరదల ఉధృతికి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ పనులు పునః ప్రారంభయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్యను తీర్చేలా పకడ్బందీ చర్యలు చేపడతామని వివరించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బోడుప్పల్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నయా పైసా తెచ్చిన దాఖలాలు లేవని, కేవలం మున్సిపల్ నిధులు వెచ్చించి అన్నీ తానే చేశానంటూ జబ్బలు చరుచుకున్నారని విమర్శించారు. ఆయన బోడుప్పల్లో చేసిన అరాచకాలను వెలికితీస్తామన్నారు. నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు అందరినీ కలుపుపోయి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.మేయర్ ఎన్నికలో తనకు సహకరించిన నాయకులు, కార్పొరేటర్లకు అజయ్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మేయర్, డిప్యూటీ మేయర్‌లను న్మానిస్తున్న మైనంపల్లి హనుమంతరావు, తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు

## రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇల్లు ముట్టడించిన అంగన్వాడిలు



స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇంటి ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై0 15): వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇంటిని అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని ముట్టడి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భారతి, మనోహర లక్ష్మి లు మాట్లాడుతూ.. 45 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయనకు రిటర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలన్నారు. జీవితంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి సీఎం అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ వికారాబాద్ జిల్లా వాసి సీఎం జిల్లా వాసి కావున మహిళల పట్ల చిత్తశుద్ధి కలగజేసుకొని కనీస వేతనాల జీవో పెన్షన్ సౌకర్యం రిటర్మెంట్ బెనిఫిట్స్ జీవో విడుదల చేసి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపుల భాగంగా వికారాబాద్ జిల్లా శాసనసభ స్పీకర్ ఇంటిముందు అంగన్వాడీలు ఆందోళన చేయడం జరిగిందని సిఐటి యు జిల్లా అధ్యక్షులు మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల జిల్లా నాయకులు కార్యకర్తలు సంతోష, సునీత, అండాలు, భారతి, ఇందిరా, సుజాత, లక్ష్మి, స్వరూప, నాగమణి, విజయ, సంతోష, సులోచన శివలీల తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎంపీ ఈటలకు వినతి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 15) :మల్కాజిగిరి పోస్ట్ ఆఫీస్ కు స్వంత భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి స్వంత భవనం లేక అద్దె భవనంలో కొనసాగుతుందని ప్రతిసారి అద్దె సరైన సమయానికి చెల్లించక గడువు ముగియడంతో మల్కాజిగిరి పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని మరో అద్దె భవనానికి మార్చడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం 100 రోజుల పాలనలో 100 ప్రభుత్వ స్వంత భవనాలు నిర్మించుకోవాలని సంకల్పించడం అభినందనీయమని ఇందులో భాగంగా మల్కాజిగిరి పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి స్వంత భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎంపీ ఈటెల రాజేందర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్కిల్ సెక్రెటరీ పి.లక్ష్మీనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 2008, డిఎస్సీ, డిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- వైద్య ఆరోగ్యశాఖ కేబినేట్ మంత్రి, దామోదర రాజ నర్సింహ కలిసిన 2008, డిఎస్సీ డిఎడ్ అభ్యర్థులు



మంత్రికి విన్నవిస్తున్న అభ్యర్థులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 15): 2008, డిఎస్సీలో క్యాలిఫై అయిన ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు సోమవారం హైదరాబాద్లోని క్యాబినేట్ మినిస్టర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను కలిసి మోయోరండం అందజేశారు. ఈసందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ.. గతంలో డిఎడ్, 2007, 2009, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు 2008, డిఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పడి కాంగ్రెస్ ప్రభుత్వాని కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు 2008, డిఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంతా కోర్టును అశ్రయించడం జరిగిందన్నారు. దింతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008, డిఎస్సీలో అభ్యర్థులు అందరు పరీక్ష రాయడం జరిగిందన్నారు. 261012008, డిఎస్సీలో సెలక్షన్ లిస్టు, మెరిట్ లీస్టులో పేర్లు నమోదు అయిఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికేట్స్ కుడా వేరిఫికేషన్ చేయడం జరిగిందనిప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయిన అభ్యర్థులకుఉద్యోగాలు ఇవ్వకుండా వితల్లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకుఅన్యాయం చేసిందని కేబినేట్ మంత్రికి వివరించడం జరిగిందన్నారు. దీంతోకోర్టు అర్డర్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా మాకు తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. 2008, డిఎస్సీలో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008, డిఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ లో కుడా డిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని కేబినేట్ మంత్రికి వివరించడం జరిగిదన్నారు. దింతో వైద్య ఆరోగ్య శాఖ కేబినేట్ మంత్రి రాజ నర్సింహ ఆంధ్రప్రదేశ్ నుంచి ఫైల్ తెప్పించి డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘు, కిశోర్, జగన్నాథ్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు మోటార్ సైకిల్స్ వేలం పాట

- ఎక్సైజ్ సీఐ సహదేవుడు



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జూలై 16): నేడు టీవీఎస్ జూపిటర్ టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు వేలం నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ సహదేవుడు తెలిపారు మోమిన్ పేటలో ఎక్సైజ్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతుల ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నికల ప్రచారంలో రుణామాఫీపై ఎలాంటి నిబంధనాలు పెట్టని కాంగ్రెస్ ఇప్పుడు నిబంధనలు పెట్టడం దారుణం
- ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా అందరికి 2లక్షల రుణాలు మాఫీ చేయాలి
- కిసాన్ మెర్చా జిల్లా అధ్యక్షుడు కాళ్ల సంజీవరెడ్డి

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(జూలై15):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది అందులో భాగంగా ఆగస్టు 15 నాటికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కొత్త గైడ్లైన్స్ తీసుకొస్తున్నామని గత ఐదు నెలల నుండి చెబుతూ వచ్చింది తీరా నేడు రైతులకు రుణమాఫీ ఇస్తూనే రైతుల ఆశలపై కన్నీటినీళ్లు చల్లినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాళ్ళ సంజీవరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని బేషరత్తుగా 2 లక్షల రుణమాఫీ ప్రతి ఒక్కరికి వర్తించేలా ఎలాంటి షరుతులు లేకుండా చేయాలని



డిమాండ్ చేశారు.2 లక్షల రుణమాఫీకి మార్గదర్శకాలు సిద్ధం అని రేవంత్ సర్కార్ రైతుల ఆశలపై నీళ్లు చల్లడం పై ఆయన మండి పడ్డారు.ఎన్నికల్లో రైతులకి హామీ ఇచ్చిన విదంగా బేషరతుగా రుణామాఫీ చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగినాక బోడ మల్లన్న అన్నటుగా వ్యవహరించడం సరైనపద్ధతి కాదని విమర్శించారు.ఎన్నికల్లో లక్ష రూపాయల రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకులకు వెంటనే వెళ్లి ఇంకో లక్ష రుణాం తీస్కోండని నేను రాగానే ప్రతి ఒకరికి మాఫీ చేస్తానని తెలిపి ఇప్పుడు గద్దెనెక్కి ఇప్పుడెమో రేషన్ కార్డు ప్రామాణికం అని కుటుంబంలో అందరి రుణాలు కలిపి అని మరియు 3లక్షల రుణం తీసుకుంటే లక్ష బ్యాంకులో కడితేనే 2లక్షలు మాఫీ అనడం సరికాదాన్నారు.ఇలా మాట ఇచ్చి తపితే వచ్చే ఎన్నికలలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతారని అన్నారు.రాబోయే రోజుల్లో రైతుల పక్షాన బిజెపి కిసాన్ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలి

▶▶ కాంగ్రెస్ నాయకులు బంటారం ఐశ్వర్యమల్లేష్‌గౌడ్ సొంత నిధులతో చేగూర్ జడ్‌పిహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులు, టై, బెల్ట్, ఐడి కార్డుల పంపిణీ ▶▶ ముఖ్య అతిథిగా హాజరై మల్లేష్ దంపతుల సత్కార కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్







నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 15): విద్యార్థులంతా చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉమ్మడి కొత్తూర్, నందిగామ మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, టై, బెల్ట్, గుర్తింపు కార్డులను సమకూర్చిన ఐశ్వర్య మల్లేష్‌గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని పాలక ప్రభుత్వాలతో పాటు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విరివిగా ముందుకు రావాలని మాజీ ఎంపిపి పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్‌కాంగ్రెస్ నాయకులు బంటారం ఐశ్వర్యమల్లేష్‌గౌడ్ దంపతులు తమ సొంత నిధులతో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, ఐడి కార్డుతో పాటు టై, బెల్ట్‌లను సమకూర్చారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దాత ఐశ్వర్యమల్లేష్‌గౌడ్‌తో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీచేశారు. ఈసందర్భంగా ఐశ్వర్యమల్లేష్‌గౌడ్‌లను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేగూర్ గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు, నాయకులు పబ్బే రవితేజ , కావలి మధుయాదవ్ , యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ , పబ్బే నరేందర్ , అన్నారం నర్సింహ్మా, ఎల్లికట్టె రాజు, శ్రీనివాస్, లెంకపోతుల నర్సింహ్మా, కుమార్ గౌడ్ , వెంకట్ స్వామి, ప్రణవ్, ఖరీం, బంటారం శ్రీకాంత్ గౌడ్, గరిగే శ్రీకాంత్ గౌడ్, గిరి, రఘు గౌడ్ , కొత్తూరు రాజు, దొర కృష్ణ , నర్సింగ్ రావు, పబ్బే చంటి , పబ్బే నరేందర్ , నరేష్ , ప్రశాంత్ గౌడ్ , వెంకట్ చారి, నరేష్, కిరణ్ గౌడ్, మహేష్ గౌడ్, శివ గౌడ్ , కుమార్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్‌తో అంతారం గ్రామ ప్రజల భవిష్యత్ అంధకారం

–నేల కాలుష్యంతో కలరా, టైపాయిడ్‌లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం –మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి –ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మహేందర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 15) ః చేవెళ్ల మండలం అంతారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 185లో కొనసాగుతున్న మైనింగ్‌ని వెంటనే నిలిపివేయాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాంకి అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మహేందర్, బి.మల్లేష్ మాట్లాడుతూ....100 ఎకరాల విస్తీర్ణంలో గల గుట్టను ఇప్పటికే నేలమట్టం చేశారని మైనింగ్ వాళ్లు కనీస సంపద కోసం లోతు ఎక్కువగా తవ్వడం వల్ల చెత్తాచెదారం నేలలోకి చేరడంతో భూమి లోపల ఉన్న కొన్ని పదార్థాలను తొలగించడం వల్ల నేల ఉత్పాదకత సామెత మొక్కల భూగర్భ జలాల నాణ్యతను తగ్గించే పరిస్థితులు ఏర్పడవచ్చన్నారు. దీనివల్ల నేల కాలుష్యం ఏర్పడి భవిష్యత్తులో అంతారం గ్రామ ప్రజల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతుందని గనుల తవ్వకం ఉపరితల భూగర్భ సారవంతమైన ఏ దీక్షక్రం, ది–దీక్షక్రం అను రెండు పోరలు తగ్గిపోవడం వల్ల వృక్ష సంపదపై ప్రభావం పడుతుందన్నారు.నెలలోని వివిధ రకాల సూక్ష్మజీవులు మానవునికి సంక్రమించి ధనురాత్వం కలరా, టైపాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని రేడియోధార్మిక ప్రదర్శన పదార్థాలను శోషించుకున్న వృక్ష జంతుజాలాన్ని మానవుడు ఆహారంగా తీసుకుంటే అది ఆ సాధారణ లక్షణాలకు దారితీసి ఎముకల్లో, కణజాలల్లో నిక్షిప్తం కావడం వల్ల ఎముకలు తెలుసుగా మారుతాయన్నారు. అంతారం గ్రామ ప్రజల భవిష్యత్తు దృష్ట్యా పర్యావరణాన్ని కాపాడడం కోసం మైనింగ్ అనుమతులు రద్దు చేసి దానిని పూర్తిగా ఇక్కడి నుండి తొలగించాలన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, పీడీఎస్‌యు నాయకులు రాజేష్ తదితరులున్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్నం భోజన కార్మికుల ధర్నా

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 15): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు ధర్నా నిర్వహించారు సోమవారం సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టి బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు చెల్లించ లేదన్నారు. మెస్ చార్జీలు ఇవ్వకపోవడంతో కోడిగుడ్డు బిల్లులు నెలలుగా ఇవ్వకపోవడం కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శన అని అన్నారు.ప్రభుత్వంలోకి రాకముందు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 10వేల వేతనాన్ని ఇస్తామని ప్రకటించిన సీఎం ఆ దిశగా ఇప్పటివరకు జీవో జారీ చేయలేదని విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందని పేద పిల్లలకి వండి వడ్డిస్తే ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఐదు తారీకు లోపు జీతాలను చెల్లిస్తుందని కానీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే అప్పులు చేసి బంగారం తాకట్టు పెట్టి వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కళ్ళు తెరిపించడం కోసం రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు సోమవారం నుండి నాలుగు రోజుల వరకు కొనసాగుతాయని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పజెప్పే యోజనను



విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 20 సంవత్సరాలుగా తమ జీవితాలను తాకట్టుపెట్టి పాఠశాలలో వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధుల వేధింపులు ఆపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక మండల అధ్యక్షులు కళ్యాణ్ కార్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతి, నాయకులు కిషన్ జి, లలిత,మంగ భాగ్యలక్ష్మి, అలివేలు, శారద, శంకరమ్మ, అశ్విని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కో అప్షన్ మెంబర్ సిద్ధప్ప జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(జులై 15)ః మణికొండ మున్సిపల్‌లోని రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవ ర్గ సభ్యులు మరియు కో అప్షన్ సభ్యులు జె.సిద్ధప్ప జన్మదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని బిజెపి ఆద్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దప్ప మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు శంకర్‌సింగ్, నర్సింగ్‌రావు, బి.రవికాంత్‌రెడ్డి, బి. శివకుమార్, వెంకటచారి, వినోద్, మధు, కిరణ్, ఆనందరావు, రాజేష్, శివరాంరెడ్డి, వెంకటేశ్, దేవేందర్, హనుమంతు, బాలకృష్ణ, సంగీత, సుజాత, సునీత పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

★ సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ
★ మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (జులై 15) : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు కొన్నేండ్లుగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ విద్యార్థుల కడుపులు నింపుతున్నారన్నారు. అలాంటి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులతో పాటు, జీవో 8 ప్రకారం వేతనాలు, పీఆర్సీ వెంటనే అందించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగు రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కోశాధికారి చింతకింది సరిత, నాయకులు అలివేలు, జంగమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యం ప్రతి ఒక్కరికి అందాలి

★బ్రైట్ ఆసుపత్రి సేవలను విస్తరిస్తున్నాం
★జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరంలో హాస్పిటల్ ఎండి డాక్టర్ ప్రవీణ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 15): ప్రతి మానవుడికి డబ్బు కంటే ఆరోగ్యం ముఖ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇల్లు ఊరు సమాజం బాగుంటుందని బ్రైట్ ఆసుపత్రి ఎండి ప్రవీణ్ అన్నారు. ఆదివారం నాడు నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.... పేదలకు ఉచిత వైద్యం మందులు అందించాలని బ్రైట్ హాస్పిటల్ సేవలు అభినందనీయమని అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు బడంగ్పేట్ కార్పొరేషన్లో విస్తరిస్తామని ఆదర్శ ఫౌండేషన్ చైర్ పర్సన్ విలేజి లైబ్రరీ వ్యవస్థాపకులు జి అనితారెడ్డి తెలిపారు. పార్టీలకు అతీతంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య సేవలతో ఖిబిజీబి అన్ని పరీక్షలపై 50 శాతం రాయితీలు ఇచ్చిన ఆసుపత్రికి నాదర్గుల్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పది శాతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే స్థానికులకు కేటాయించాలి

● కలెక్టర్‌ను కోరిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జులై 15): నాగారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 258 లో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని వీటిలో స్థానికులకు 10 శాతం ఇల్లు కేటాయించకుండా పేదలను మోసం చేసిందని నాగారం మున్సిపల్ చైర్మన్ కాకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ కలెక్టరేట్ లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గౌతం కు మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్దవరం వేణు గోపాల్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... రాంపల్లి సర్వేనెంబర్ 258 నందు 52 ఎకరాల ప్రభుత్వ భూమిని రాంపల్లి గ్రామంలోని పనిపాటలోళ్లు అనగా చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్డెర మాల మాదిగ వడ్రంగి,తదితర కులవృత్తుల వారు, వారి తాత ముత్తాతల కాలం నుండి ఎన్నో ఏళ్లుగా వర్షాధార పంటలు పండించుకొని జీవనం సాగించేవారు. వీరికి ఎటువంటి వ్యవసాయ భూమి గానీ ఆస్తిపాస్తులు గాని లేనటువంటి నిరుపేదలు ఐతే అట్టి భూమిని ఎన్నో సంవత్సరాలుగా భూమికి శిస్తు సైతం చెల్లించి ఉన్నారు. కానీ గత తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు 2017వ, సంవత్సరంలో అట్టి భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకుందని తెలిపారు. అట్టి స్థలంలో పేదల కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని, అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్థానికులకు 10 శాతం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చి,జీవో సైతం ఇవ్వడం జరిగిందన్నారు.కానీ ఇళ్లను స్థానికులకు ఇవ్వకుండా స్థానికేతరులకు కేటాయించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని పాటలోళ్లు, బీద,పేద ప్రజల తరఫున తాము హైకోర్టును ఆశ్రయించగా స్థానికులకు 10 శాతం జీవో ప్రకారం ఇళ్లను పేదలకు కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేయనైనదని అన్నారు. కావున జిల్లా కలెక్టర్ గౌతం తక్షణమే స్పందించి పేద ప్రజలకు పది శాతం డబుల్ బెడ్రూం ఇళ్ళని కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,బిజెపి శ్రేణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో..బిజెపి నాయకుడు మాజీ జెడ్పిటిసి మునుగంటి సురేష్, మాజీ ఎంపీటీసీ తరిగుప్పల బాలరాజు, నాగారం కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్ గౌడ్,బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, నాయకులు అక్కల సురేష్, పొట్టంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు, జూపల్లి నరేష్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

● పెన్షనర్ల జేఏసీ నేతలు



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 15): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పెన్షనర్ల జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ... పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు కరువు భత్యములను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈహెచ్ఎస్ పథకం ద్వారా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్సలు అందజేయాలన్నారు. ఈహెచ్ఎస్ పథకం ను యూనివర్సిటీ, రిటైర్డ్ కాలేజీ టీచర్లకు, జిహెచ్ఎంసి ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందికి, మార్కెటింగ్ శాఖల పెన్షనర్లకు వర్తింపచేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు వెల్నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు మూడు నెలల్లో చెల్లించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐ ఆర్ ఐదు శాతం ను ఇరవై శాతంకు పెంచాలని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ ను ఇచ్చి గౌరవించాలన్నారు. ఖాళీగా ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనము పెన్షనర్ల కార్యాలయం కొరకు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జేఏసీ కన్వీనర్ వీరమల్ల నర్సింగరావు, మేడ్చల్ అధ్యక్షులు బాల మల్లేష్, యాదగిరి, సత్యనారాయణ, కేశవరావు, నరసింహారావు, నిరంజన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోడుప్పల్ నగర డిప్యూటీ మేయర్‌గా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఎన్నిక



బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): బోడుప్పల్ నగర డిప్యూటీ మేయర్గా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఎన్నికయ్యారు. నగరంలోని 4వ డివిజన్ నుంచి కార్పొరేటర్గా కొనసాగుతున్న కొత్త స్రవంతి కిషోర్ గౌడ్కు నూతన డిప్యూటీ మేయర్ పదవి వరించింది. అయితే డిప్యూటీ మేయర్ ఎన్నిక అనుకున్నంత సులువుగా జరగలేదనే చెప్పుకోవాలి. డిప్యూటీ మేయర్ ను ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు శ్రమ పడాల్సి వచ్చింది. అయితే ఈ పదవికి పోటీ తీవ్రంగా ఉండి ఏకాభిప్రాయం కుదర లేదు, ఇద్దరు, ముగ్గురు కార్పొరేటర్లు తీవ్రంగా పోటీ పడ్డారు. చివరి వరకు కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ తీవ్రంగా పోటీ పడినా పార్టీ మల్కాజిగిరి ఇంచార్జీ మైనంపల్లి హన్మంత రావు, మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్లు జోక్యం చేసుకుని బుజ్జగించారు. చివరకు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ను డిప్యూటీ మేయర్ పదవి వరించింది. అనంతరం స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ పదవి రావడం తో నాకు మరింత బాధ్యతలు పెరిగాయని, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అనునిత్యం పనిచేస్తానని, నా ఎన్నికకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న స్రవంతి కిషోర్ గౌడ్

## మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా తిరువెంగల లక్ష్మి వేణు



నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జులై,15): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నాగారం మున్సిపల్ కౌన్సిలర్ తిరువెంగల లక్ష్మి వేణు గోపాల్ ని జిల్లా రూరల్ అధ్యక్షులు పటోళ్ల విక్రం రెడ్డి నియమించారు. అలాగే మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా సుజాత నాయక్, సంధ్యారెడ్డి లను నియమించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వేణుగోపాల్ మాట్లాడుతూ ...... తనని నమ్మి జిల్లా బాధ్యతలు ఇచ్చినందుకు అధ్యక్షులు విక్రం రెడ్డి కి, జిల్లా పార్టీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు షాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## వేరే ఊరు ఓట్లు మా ఊరిలో నుండి తొలగించండి

● తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన రాంపూర్ ప్రజలు



తహసిల్దారుకు వినతి పత్రం ఇస్తున్న రామాపూర్ ప్రజలు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): కోట్ పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వేరే గ్రామానికి చెందిన ఈడిగి రాములు, బుగ్గాపురం, కోటపల్లి మండలం, తాండూర్ నియోజక వర్గం కు చెందిన ఓట్లు నమోదు కావడం జరిగిందని ఇలాంటి ఓట్లు రాంపూర్ ఓటర్ జాబితాలో ఎన్ని ఉన్నా తొలగించాలని స్థానిక తహశీల్దార్ ఆశాజ్యోతి కి గ్రామ ప్రజలతో కలిసి నాయకులు మహేశ్వర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల ఎంపి ఎన్నికల్లో వేరే గ్రామాల ప్రజలు ఓట్లు రాంపూర్ గ్రామంలో నమోదు కావడం జరిగిందని. అలాంటి ఓట్లను రద్దు చేయాలని స్థానిక తహశీల్దార్ ఆశాజ్యోతి కి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో వినతి పత్రం ద్వార తెలపడం జరిగిందన్నారు. బుగ్గపూర్ గ్రామానికి చెందిన ఇడిగి రాములు నా ఓటు తప్పుగా రాంపూర్ గ్రామంలో నమోదు కావడం జరిగిందని నా సొంత గ్రామం అయిన బుగ్గపురం కోటపల్లి మండలం, తాండూర్ నియోజక వర్గంలో నా ఓటును మార్చగలరని రాంపూర్ గ్రామ ప్రజలతో కలసి తహశీల్దార్ కు వచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు స్పందించి తహశీల్దార్ మాట్లాడుతూ.. రాంపూర్ గ్రామంలో బుగ్గపూర్ గ్రామానికి చెందిన ఓట్లు నమోదు అయిన వాటిని తొలగించుతామని రాంపూర్ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ప్రజలు రెండువందలకు పైగా పాల్గొన్నారు.

## రైతుల కుటుంబాలకు అండగా ఉంటాం

● కుల్కచర్ల పిఏసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్



ఆర్థిక సహాయం అందిస్తున్న కొండయ్య

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 15): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు అండగా ఉంటామని కుల్కచర్ల పిఏసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన రైతు బొడ నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతు నగరంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పిఏసిఎస్ ద్వారా రైతు అకాల మరణం చెందితే అంత్యక్రియల కోసం అందిస్తున్న 9వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబ సభ్యులకు డైరెక్టర్ కొండయ్య గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల్యాగల రాములు, చిన్న రాములు,శ్రీనివాస్ గౌడ్, బొడ రాములు, అంచన్ పల్లి నర్సింహులు, కిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘీగూడ రెవెన్యూలో ఏడెకరాల ప్రభుత్వ భూమి కబ్జా

▶▶ అడ్డుకున్న బీజేపీ నాయకులపై అక్రమ కేసులు బెదిరింపులు ▶▶ కబ్జాకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

▶▶ అక్రమార్కులకు వంతపాడుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి బొక్క నర్సింహారెడ్డి







శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 15) : శంషాబాద్ మండల పరిధిలోని చిన్నగోల్కోండ గ్రామ పంచాయతీ సంఘీగూడ గ్రామ రెవెన్యూలో సర్వే నెంబరు 118లో 7 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమిని ఎదెచ్చగా కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ నాయకులు అడ్డు కోవడంతో వారిని బెదిరించి వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆద్వర్యంలో రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజన్‌కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మల్లేశ్ యాదవ్, మహాలింగం తదితరులతో కలిసి రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో అడీషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డిని కలిసి సంఘీగూడలో కబ్జాకు గురౌతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతు... కబ్జాకు గురౌతున్న ప్రభుత్వ భూమిని వెంటనే చర్యలు చేపట్టి ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి. ఇంత జరుగుతున్న స్థానిక రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కబ్జా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను వదిలిపెట్టి... భూమిని కాపాడలని చూసిన బీజేపీ నాయకులపై బెదిరింపులు అక్రమ కేసులు పెడతారా..?అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులతో కుమ్మకై బీజేపీ నాయకులపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కబ్జా చేసిన భూమిపై కడీలు, పెన్సింగ్, ప్రహారీ గోడలను వెంటనే తొలగించాలని... ఈ చర్యకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన ఎమ్మార్వో , ఆర్ఐలపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ తరపున బొక్క నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమార్కులపై బీజేపీ ఎప్పుడు పోరాడుతుంది ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా ఎల్లప్పుడు బీజేపీ ప్రజల తరపున పోరాడుతుందని ఆయన ఈసందర్భంగా అన్నారు.

# నూతన కార్యాలయ నిర్మాణ స్థలంను అధికారులు పూర్తిగా వినియోగించలేకపోయారు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కార్యాలయ నిర్మాణానికి కేటా యించిన స్థలంను అధికారులు పూర్తిగా వినియోగిం చలేక పోయారని స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు 2 ఎకరాల 7 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. అందులో నుంచి ఒక ఎకరం వరకు కార్యాలయ నిర్మాణం, వాహనాలు నిలుపు స్థలాన్ని అధికారులు వినియోగించుకున్నారు. మిగతా స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు వదిలేశారు. వదిలేసిన స్థలంలో ఆ స్థలానికి ఆనుకున్న ఉన్న పక్క స్థలం యజమానులు అందులో వెంచర్ చేసి కోట్ల రూపాయల స్థలాన్ని విక్రయించుకున్నారని ఆరోపణలు వ చ్చాయి. గతంలో ప్రస్తుతం ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్‌లు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. వదిలేసిన స్థలాన్ని కార్పోరేషన్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని, అందులో హద్దులు ఏర్పాటు చేసి కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఈ స్థలం గురించి బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్రను వివరణ కోరగా ఆయన మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంటానని వెల్లడించినప్పటికీ ఇంత వరకు ఆ పని చేయకపోవడంతో స్థానికులు ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు. గతంలో ఈ స్థలం గురించి బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్రను వివరణ కోరగా మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పూర్తిగా స్వాధీనపరచుకుంటానని వెల్లడించినప్పటికీ ఇంత వరకు ఆ పనిచేయకపోవడంతో స్థలాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని పలువురు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడటంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరి మెప్పు కోసం కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని గాలికి వదిలేశారని నిలదీస్తున్నారు. కోట్ల రూపాయల ముడుపులు అందుకొని కార్పోరేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారని ఆరోపిస్తున్నారు.

**అప్పుడు ప్రశ్నించి ఇప్పుడు మౌనంగా...**

మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం నిర్మాణాలలో భారీగా అవకతవకలు జరిగాయని, కార్పోరేషన్ కార్యాలయానికి కేటాయించిన స్థలం ప్రైవేట్ వ్యక్తులకు మాజీ మేయర్ అప్పగించారని విలేకర్ల సమావేశంలో మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు ఆధారాలతో వెల్లడించారు. కానీ నేడు మేయర్‌గా బాధ్యతలు చేపట్టాక కార్పోరేషన్ కార్యాలయం నిర్మాణంపై పెదవి విప్పడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఎందుకు ప్రభుత్వ స్థలాన్ని కాపాడలేకపోతున్నారనే విషయంపై స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.







# వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలి

★బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుళ్ళ సత్కార కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 15): వృత్తిధర్మాన్ని అంకితభావం, సేవాని రతితో నిర్వర్తించే పోలీసు ఉద్యోగులు ప్రజల్లో గుర్తింపు పొందుతారని ఆమనగల్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ యాదవ్ అన్నారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక పి.ఎస్‌లో కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రఘునాయక్, శ్రీశైలంలకు సత్కార, వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌యాదవ్, ఏఎస్ఐ బాల్‌రెడ్డి, సహచర ఉద్యోగులు బదిలీపై కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్న రఘునాయక్, అదే విధంగా కేశంపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయిన సి.హెచ్. శ్రీశైలంలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్ళు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫ్రోటో కాల్ పాటించలేని కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు

★ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుంది



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 15): ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కి మహిళ ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం ఇదేనా... ఇది లాగానే కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులకే ఈ విధంగా జరగడం చాలా బాధాకరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రోటో కాల్ ప్రకారంగా పిలవాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి మరియు మున్సిపల్ మేయర్ కి ఇచ్చే గౌరవం శాసన సభ్యురాలికిచ్చే గౌరవం ఇదేనా ప్రతిపక్ష ఎమ్మెల్యేలైన అయినంత మాత్రాన ఫ్రోటో కాల్ ప్రకారం వారికి ఇచ్చే గౌరవం వారికి ఇవ్వాలినీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంతేతప్ప ఫ్రోటో కాల్ పాటించకుండా మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కి ఇచ్చే గౌరవం కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఇదే పద్ధతి కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పుట్టగతులు లేకుండా పోతుందినీ అన్నారు.ఈ సంఘటనను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నానీ బొౠ రవి పేర్కొన్నారు.

# అభివృద్ధే ప్రధాన ధ్యేయం : కార్పొరేటర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ.34 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో మొదటి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. వార్డు పరిధిలో రోడ్లను పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సహకరించిన ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, డీఈ యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు ధర్నాడ లక్ష్మణ్, కృష్ణసాగర్, అజ్జు, రామ్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలి

– మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 15) : ప్రభుత్వం పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడానికి కృషి చేస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని అమ్మమాట అంగన్‌వాడీ బాట – తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో అంగన్‌వాడీలలో చిన్నారులను చేర్పించాలన్నారు. ఈ విషయంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, సరస్వతీ, శాలిని, జీ.వనజ, జీ.విజయ పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 15) : కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలిపై వెళ్ళిన ఉపాధ్యాయులను మాజీ వైస్‌ఎంపిపి రాజేష్ పటేల్ సోమ వారంమండల కేంద్రం లోని జిఎమ్ పటేల్ గార్డెన్‌లో ఉపాధ్యాయులను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలిపై వెళ్ళడం తప్పనిసరి అని పేర్కోన్నారు. పాఠశాలలోని చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను బోదించారని అన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు బాగా చదవాలని అన్నారు ఉపాధ్యాయులకు బదిలీలు తప్పనిసరి ఉంటాయని అన్నారు. నూతన వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. అదేవిదంగా పుష్ప, జనార్ధన్‌రెడ్డి, బాల్‌చంద్, ఉపాధ్యాయులకు పదోన్నతి పొందారు. 15 మంది ఉపాధ్యాయులు బదిలిలపై వెళ్ళారు. ఈకార్యక్రమంలో గోపినాథ్, గంగిరెడ్డి, ప్రసాద్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలను ధగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు అండగా ఉంటుంది
- జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ రాజు గౌడ్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జులై 15): గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో మంచిపనులు చేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు అందరిని ముఖ్యంగా నిరుద్యోగులను ధగా చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ ఐన రాజు గౌడ్ పేర్కొన్నారు. నిరుద్యోగులకు తమ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని ఆయన సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులు సచివాలయాన్ని ముట్టడికి పిలుపునిస్తే అడుగడుగునా పోలీసులు అడ్డుపడుతూ ఎక్కడపడితే అక్కడ అరెస్టులు చేసారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంత భయం ఎందుకు,నిరుద్యోగులపై ఇంత కసి ఎందుకని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ పథకాల తోపాటు గ్రూప్-1,గ్రూప్-2,గ్రూప్-3 పోస్టులు అధికంగా పెంచి పరీక్షలు నిర్వహిస్తామని ఎన్నో గొప్పలు చెప్పుకొని ఇప్పుడు నీరుకారుస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ లో ఉన్న 34 లక్షల మంది నిరుద్యోగులకు నెలభృతి కల్పిస్తామని,జాబ్ క్యాలెండర్ ను రిలీస్ చేస్తామని ఎన్నో గొప్పలు చెప్పి ఇప్పుడు ఏమి చేయడం లేదని ఆయన అన్నారు. గ్రూప్ -2 పోస్టులు పెంచుతామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్నవాటిని సరిపెడుతున్నారని,దింతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఫీస్ రియంబేర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు అనేక సమస్యలను ఎదురుకుంటున్నారని, కళాశాలల యాజమాన్యాలు ఎన్నో రకాలుగా ఒత్తిడ్లు చేస్తున్నారని రాజు గౌడ్ గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు కావడం లేదని,ఒక్క బస్సు ప్రయాణం తప్పిస్తే మిగితావి అందనంత దూరంలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. కొన్ని నెలలు గడవక ముందే ప్రజల్లో ముఖ్యంగా అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నదని ఆయన అన్నారు.రైతాంగం పరిస్థితి కూడా అయోమయంగా ఉన్నదని, గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరెక్ట్ టైమ్ లో ఏడాదికి రెండు సార్లు రైతుబంధు పథకం కిందా రైతు ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని ఇప్పుడు నెలలు దాటుతున్న రైతుబంధు లేదు, రైతు భరోసా లేదు అని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ అంటున్నారే కానీ ఇప్పటి వరకు అతిగతి లేదని, రుణమాఫీ లో ఎన్ని నిబంధనలు పెడతారో,ఎన్ని కోతలు విధిస్తారో మునుముందు తెలుస్తుందని రాజు గౌడ్ పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగులకు న్యాయం చేసి రైతాంగంలో ఇతర పథకాలను అమలు పరిచి ప్రజలను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాజు గౌడ్ పేర్కొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తాం

- శివాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన ఏఐటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహాన్



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జానకిరాంచౌహాన్

క్కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై 15): భక్తి భావంతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహాన్ అన్నారు. మండల కేంద్రంలోని శివాలయ నిర్మాణానికి 11,000/రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటం షాదీఖానా నూతన భవనాన్ని నిర్మించాలని ధర్నా

## రోడ్డుపై బైఠాయించి ఎంఐఎం నాయకుల రాస్తారోకో



రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న ఎంఐఎం నాయకులు



కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 15) : కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డు లో గల షాదీఖానా శిథిలావస్థకు చేరినా.. ఎవరు పట్టించుకోవడం లేదని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం షాదీఖానా ముందు రోడ్డుపై పార్టీ కార్యకర్తలు, నాయకులు, మైనారిటీ సోదరులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. ఈ సందర్భంగా ఎస్బీ.గుల్షన్ మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం నిర్మించిన షాదీఖానా శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారడంతో ముస్లిం సోదరులకు శుభ కార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేద, మధ్య తరగతి ముస్లింలు ఫంక్షన్ హాళ్లలో అద్దె చెల్లించి శుభ కార్యాలు నిర్వహించుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన షాదీఖానా భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఇందుకు స్పందించిన ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి శిథిలావస్థకు చేరిన షాదీఖానాను పరిశీలించారు. నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, ఎండీ.ముర్తజ, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.ఆబిద్, షేక్ అహ్మద్, ఎండీ.షన్వాజ్, ఎండీ.ఆమేర్, ఎండీ.రవూఫ్, ఎండీ.హస్మత్‌ఖాన్, ఎండీ.ఏజాజ్, ఎండీ.ముబీన్, ఎండీ.రహీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఎంతో దోహదం



విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందిస్తున్న నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 15): విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకుడు పద్మనాభరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటపల్లి ప్రాజెక్టులో ఇరుక్కుపోయిన పర్యాటకుల వాహనాలు



కోటపల్లి ప్రాజెక్టులో ఇరుక్కుపోయిన వాహనం

కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): జిల్లాలోనే ఆహ్లాదకరమైన వాతావరణం అంటే అనంతగిరి అడవులు, కోటపల్లి ప్రాజెక్టు గుర్తొస్తుంది. వీకెండ్ వచ్చిందంటే శనివారం, ఆదివారం రెండు రోజులు అనంతగిరి అడవులు కోటపల్లి ప్రాజెక్టు పర్యాటకులచే సందడి సందడిగా మారుతుంది. అందులో భాగంగానే ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి చైతన్య అను యువకుడు ప్రాజెక్టుకు రాగా.. చైతన్య స్నేహితులు ఏడుగురు దారూర్‌లో ఉన్నామని ఫోను చేయగా... నేను కోటపల్లి ప్రాజెక్టులో ఉన్నానని నా వద్దకు వచ్చేందుకు లొకేషన్ పంపిస్తానని షేర్ చేయడం జరిగింది. దారూర్ లో ఉన్న చైతన్య స్నేహితులు లొకేషన్ సహాయంతో ధరూర్ మీద నుండి చెరువు వద్దకు వచ్చారు. చైతన్య వద్దకు వచ్చే మార్గమధ్యలో చిన్నపాటి కాల్వ ఉండడంతో తార్ (కారు ) పైన వచ్చిన స్నేహితులు కాలువను దాటించేందుకు ప్రయత్నం చేశారు. కాలువలో దిగిన తారువాహనం ఇరుక్కుపోయింది. విషయాన్ని తెలుసుకున్న చైతన్య ఇరుక్కుపోయిన వాహనం వద్దకు వచ్చి మరో వాహనంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మరో అదే కాలువలోకి జారుతుంది. ఇక రెండు వాహనాలు బయటికి తీసేందుకు సమీపంలోని నాగసముందర్ గ్రామం నుండి ట్రాక్టర్ ను పిలిపించి వాహనాలను బయటికి తీసే ప్రయత్నం చేయగా... ట్రాక్టర్ కూడా అదేకాలువలోకి జారి పడిపోయింది. అంతలోనే భారీ వర్షం రావడంతో చైతన్య తన స్నేహితులతో అక్కడినుండి వెళ్ళిపోయారు.. సోమవారం ఉదయం కార్లు ఇరుక్కుపోయిన స్థలానికి వచ్చి నాగసముందర్ నుండి 300 మందిని పిలిపించి పోలీసుల సహాయంతో వాహనాలను బయటికి తీశారు. ఈ సంఘటనలో వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.



ప్రాజెక్టులో ఇరుక్కుపోయిన వాహనాలను బయటికి లాగుతున్న నాగసముందర్ వాసులు

# కారు ఢీ.. రోడ్డు దాటుతున్న క్యాబ్ డ్రైవర్ మృతి – హిట్ అండ్ రన్ కేసు నమోదు



అన్నోజిగూడలో జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందిన క్యాబ్ డ్రైవర్ గిరిబాబు(ఫైల్ ఫోటో).

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 15) : ఫోను మాట్లాడుకుంటు రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపిన ప్రకారం...హైద్రాబాద్ వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ ఎన్టీపీసీ చౌరస్తా వద్ద రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన క్యాబ్ డ్రైవర్ గిరిబాబు(42) ఆదివారం సాయంత్రం ఫోను మాట్లాడుకుంటు రోడ్డు దాటుచుండగా ఘట్‌కేసర్ నుండి ఉప్పల్ వైపు వెళ్లుచున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. దీంతో గిరిబాబు 10 అడుగుల దూరంలో ఎగిరి పడగా తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు రాత్రి గాంధీ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతు ఆదివారం ఉదయం మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారు ఆచూకి కొరకు సీసీ పుటేజీల ఆధారంగా గాలింపు చేపట్టారు. మృత్తుడు క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తాడని, భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుని బంధువుల కంప్లయింట్ మేరకు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

● కలెక్టర్ గౌతం పోట్రూ ● ప్రజావాణికి దాఖలైన 80 అర్జీలు


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జులై 15): ప్రజావాణి లో ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ గౌతం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ గౌతం అధికారులనుద్దేశించి మాట్లాడుతూ... అధికారులందరూ తమ శాఖలకు ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను అన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. మీ పరిధిలో పరిష్కరించలేని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, పై అధికారులకు ఆన్ లైన్‌లో అప్డేట్ చేయటం తో పాటు దరఖాస్తుదారునికి కూడా వివరాలు, సమాచారం ఇవ్వాలని సూచించారు. కాగా, ఈ సారి ప్రజావాణి కార్యక్రమంలో 80 జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ప్రజావాణికి హాజరైన అధికారులు

# ప్రజా వాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 15): ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా విద్య, వైద్య, బిసి, గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 84 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి తోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్


ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

# జర్నలిస్టులంత ప్రజా సేవకులు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


వహిద్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 15) :
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులందరు నిలవాలని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల పాత్రికేయులు నూతన కమిటి అధ్యక్షులు వహిద్‌ను శాలువతో శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ సన్మానించారు.
ఈ సందర్భంగా శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజా సమస్యలకోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేయాలని అన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, సయ్యద్ షాదిక్, జంగీర్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి


సీఎం రేవంత్‌రెడ్డితో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 15):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కొడంగల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు కలిశారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి తదితర వాటి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

# రామిడి కళావతి స్మారక భవనం

## ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 15): రామిడి కళావతి స్మారక భవనం ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోనీ అల్మాస్గూడ 26వ డివిజన్ తిరుమల నగర్‌లో రామిడి కళావతి స్మారక భవనమును మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా కాలనీలోని వివిధ అభి వృద్ధి కార్యక్ర మాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ అధ్యక్షు డు రామిడి కవితా రామ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్ర తినిధు లు అధికారులు భారత రాష్ట్ర సమితి నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయ కులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డికి శుభాకాంక్షలు


అన్వేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 15): తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సోమవారం పిఎసిఎస్ డైరెక్టర్ ఎస్ వెంకట్రామిరెడ్డి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# ప్రజారంజకంగా కాంగ్రెస్ పాలన సాగుతోంది

**మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మల్లిపెద్ది సుధీర్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**


అభినందన సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, సుధీర్ రెడ్డి, మేడ్చెల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో జనరంజక ప్రజా పాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత రావు, ఎం. సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. వజ్రేష్ యాదవ్‌లు అన్నారు. బోడుప్పల్ మున్సివల్ కార్పొరేషన్ నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఎన్నికైన నేపథ్యంలో సోమవారం నిర్వహించిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు పటిష్టమవుతోందని తెలిపారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం గత బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలయ్యిందని విమర్శించారు. వాటి నుంచి బయటపడేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంతో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో నూతన ఒరవడిని సృష్టిస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్లను అభినందించి ఘనంగా సన్మానించారు. అందరినీ కలుపుకుపోయి ఏకాభిప్రాయంతో నగర అభివృద్ధికి పాటుపడాలని, వచ్చిన పదవులకు వన్నె తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, పార్టీ బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో కారు పార్టీకి తప్పని తిప్పలు

● కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్పొరేటర్లు

● అదే దారిలో మరో కార్పొరేటర్...?



పీర్జాదిగూడ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హనుమంతరావు, సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): పీర్జాదిగూడలో కారు పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. తాజాగా పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇన్నాళ్ళు నగర మేయర్ కు బాసటగా నిలిచిన కార్పొరేటర్లు ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించి కాంగ్రెస్ లో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కౌడె పోచయ్య, బండి రమ్య సతీష్ గౌడ్, అలువాల సరిత దేవేందర్ గౌడ్ సోమవారం మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత రావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని పార్టీలో చేరారు. వీరితో పాటు మరో కార్పొరేటర్ కూడా కాంగ్రెస్లో చేరేందుకు ముందుకొస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ముగ్గురు కార్పొరేటర్ల చేరికతో



కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ సరితా దేవేందర్ గౌడ్

కౌన్సిల్లో కాంగ్రెస్ బలం 18కి చేరుకోగా బీఆర్ఎస్ కార్పొరేటర్ల సంఖ్య 08 కి పడిపోయింది. ఈ పరిణామాలతో పీర్జాదిగూడ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చే అవకాశాలు ఉండనున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్లో ఇన్నాళ్ళూ బీఆర్ఎస్ గాలి వీచినా అధికార పార్టీ ఆపరేషన్ ఆకార్ష్ తో మరింత బలహీన పడనుందనే సంకేతాలు మెండుగా కనబడుతున్నాయి.



కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కౌడే పోచయ్య

# 25 నుంచి మెదడు వాపు వ్యాధి నివారణ జెఈ టీకాల పంపిణీ

● వికారాబాద్ జిల్లా డిఎం హెచ్ఓ పాల్వాన్ కుమార



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ పల్వాన్‌కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్,(జూలై 15): ఈ నెల 25వ తేదీ నుంచి మెదడు వాపు వ్యాధి నివారణ జెఈ టీకాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ అధ్యక్షతన 22 పీహెచ్సి ల పరిధిలోని డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి మెదడు వాపు వ్యాధి నివారణకు ఇచ్చే జేఈ టీకా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జేఈ వాక్సినేషన్ కార్యక్రమం రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 6 నుండి 15 సంవత్సరాల వయసులోపు పిల్లలకు పాఠశాలల యందు జెఈ టీకా వేస్తారని చెప్పారు. 9 నెలల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో వేస్తారని తెలిపారు. శిక్షణ అనంతరం పీహెచ్సి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది వారి పరిధిలో ఉన్న 15 సంవత్సరాల లోపు పిల్లల సంఖ్యను నిర్ధారించుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ జెఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈనెల 25న జిల్లాలో ప్రారంభించబడుతుందన్నారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ మురారి



సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

మాట్లాడుతూ, జేఈ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యత, చేసుకోవలసిన ఏర్పాట్ల గురించి సిబ్బందికి శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు, 22 పీహెచ్సిల పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల సేవలు అభినందనీయం

● వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి ● తహశీల్దార్ కార్యాలయానికి కుర్చీలు బహుకరించిన సాల్వీడ్ దళిత యువజన సంఘం సభ్యులు



కుర్చీలు బహుకరిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 15)భూ సమస్యలు పరిష్కరించడంలో కుల్కచర్ల మండల తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది సేవలు అభినందనీయమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన దళిత కుటుంబాల 40ఏళ్ళుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను తహసీల్దార్ మురళీధర్, డిప్యూటీ తహశీల్దార్ రమేష్ కుమార్ తమ సిబ్బందితో వాటి పరిష్కారానికి కృషి చేయడంతో సాల్వీడ్ దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో 16కుర్చీలను బొలుసని భీంరెడ్డి చేతుల మీదుగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ సిహెచ్ ఆనందం, డి.శ్రీనివాస్,ల్యాగల నర్సింహులు, హన్మంత్, శ్రీను,అంజిలయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలి

● ఎంపీడీవో రామకృష్ణ నాయక్



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 15): ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పిరంపల్లిలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడం ద్వారా జీవకోటికి కావాల్సిన ఆక్సిజన్ అందించడం జరుగుతుందని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కరీం, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కీచక డాన్స్ మాస్టర్..

● ఒకటవ తరగతి మైనర్ విద్యార్థినితో అసభ్య ప్రవర్తన.

● దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

● నిందుతుడి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు



పాఠశాల

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 15): బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కీచక డాన్స్ మాస్టర్ వెకిలి చేష్టలు బయటపడ్డాయి. పాఠశాలకు చెందిన 1వ తరగతి చిన్నారితో అసబ్యంగా ప్రవర్తించడంతో చిన్నారి తల్లిదండ్రులకు జరిగిన విషయం శుక్రవారం తెలియజేసింది. శనివారం, ఆదివారం పాఠశాలకు సెలవులు కావడంతో సోమవారం తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని యాజమాన్యాన్ని డాన్స్ మాస్టారుని నిలదీసారు. పలువురు డాన్స్ మాస్టర్ కు దేహశుద్ధి చేశారు. ఎన్ని కొత్త కఠినమైన చట్టాలు తీసుకువచ్చిన సరే చిన్నారులపై లైంగిక దాడులు ఆగడంలేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. నిందుతున్ని కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు. తల్లిదండ్రులు బంధువులు పోలీసులకు పిర్యాదు చేశారు. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కిరణ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో డాన్స్ మాస్టర్ ను, పాఠశాల వద్ద అదుపులోకి తీసుకుని నిందుతుడి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

# నవాబ్‌పేట్‌లో భారీ వర్షానికి విరిగి చెట్లు

● నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు

● విద్యుత్ సరఫరాకు అంతరాయం



తెగిపడిన వైర్లను సరి చేస్తునన లైన్‌మెన్‌లు

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 15): నవాబుపేట మండల కేంద్రంలో గత మూడు రోజులుగా భారీగా వర్షం కురుస్తుంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని ప్రభుదాస్ వాటిక ఆశ్రమంలో భారీ వృక్షాలు విరిగిపడడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో రాత్రి 12 గంటల నుండి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనవలసి వచ్చింది. సమస్యను గుర్తించిన విద్యుత్ శాఖఅధికారులు వారి సిబ్బంది డిఈ సంజీవ్ ఆధ్వర్యంలో లైన్మెన్ రుక్మయ్య లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి సమక్షంలో వారి సిబ్బంది 16 మంది మరియు కాంట్రాక్టర్ కృష్ణ సిబ్బందితో కలిసి ఉదయం ఆరు గంటల నుండి శ్రమించి భారీ వృక్షాలను తొలగించారు. నూతన స్తంభాలు వేసి సాయంత్రం నాలుగు గంటలకు విద్యుత్తును ఎదావిధిగా సరఫరా చేశారు. మండల కేంద్రంలో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాసిల్దార్ కార్యాలయం లో భూమి రిజిస్ట్రేషన్లు మీసేవ పనులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు, బ్యాంకు లావాదేవీలు నిలిచిపోయాయి.

# ఇండ్ల మధ్య నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ తగుజాగ్రత్తలు తీసుకోవాలి

● పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్



నీటి నిల్వను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 15) : ఇండ్ల మధ్య మురగు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీ సమీపంలో సింగిరెడ్డి నర్సింహా రెడ్డికి చెందిన పట్టా భూమిలో మురుగు నీరు చేరి చెరువును తలపిస్తుండడంతో దోమల ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించిన వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ సోమవారం కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌తో కలసి నీళు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని యజమానికి సూచించారు. ఈ మేరకు వైస్ చైర్మన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఉన్నప్పుడే అంటువ్యాదులు దూరమైతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ మహిపాల్ యాదవ్, నాయకులు శేఖర్, స్థానిక కాలనీ వాసులు తదతరులు పాల్గొన్నారు

# వానాకాలం... వ్యాధుల కాలం...

● సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త ● సీజన్లో.. డయేరియా, డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువే ● అప్రమత్తంగా ఉండడమే అసలైన మందు ● దోమలు విజృంభిస్తే రోగాలు తథ్యం ● లి వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిలి ● నిల్వ ఆహార పదార్థాలతో చేటు

వ్యాధులకు కూడా సీజన్ ఉంటుంది. సీజన్ అంటే వ్యాధులు విజృంభించేందుకు అనుకూలమైన వాతావరణం ఉండటం, వర్ష కాలంలో వైరస్ బ్యాక్టీరియా వేగంగా విస్తరిస్తాయి. వర్ష కాలం ప్రారంభం కాగానే వైరస్ బ్యాక్టీరియాకు జీవం వస్తుంది. పరాన్న జీవులు అయిన ఇవి మనిషి శరీరంలోకి ఏదో ఒక రూపం లో ప్రవేశించాక తమ ప్రభావం చూపిస్తాయి. చల్లటి వాతావరణం ఎక్కడికి అక్కడ నీటి నిల్వలు, కలుషిత నీరు, నిల్వ ఆహారం రోగాల విజృంభణకు ప్రధాన కారణం. అందువల్ల వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై లిసూర్య ప్రత్యేక కథనంలి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 15) :వర్షా కాలం ప్రారంభం కాగానే వర్షలు విపరీతంగా కురుస్తాయి. వర్షా కాలంలో వ్యాధులు విజృంభిస్తాయి. వర్షా కాలంలో విజృభించే వ్యాధులలో అతిసారం,డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, వంటి ప్రధానమైన వ్యాధులు. వర్షా కాలంలో రోడ్లు, కాలువలు, ఇళ్ల పరిసరాలు ఎక్కడ చూసిన నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటి నిల్వలె దోమలు వృద్ధికి కారణం అవుతాయి. వానకాలంలో నీరు కలుషితం అవుతుంది. ఇలా నీరు, ఆహారం కలుషితం అయిన దోమల విజృంభణ అధికమై వ్యాధులు ప్రబలడం ఖాయం. వర్ష కాలంలో వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవాలి. లేదంటే వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

**వ్యాధుల విజృంభణ ఇలా :**

నీరు, ఆహారం, కలుషితమైనపుడు ఈకోలైన్, సాల్మో నెల్లా రోటా, వంటి వేల రకాల వైరస్, బ్యాక్టీరియాలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. డయేరియా లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కొన్ని రకాలవైరస్ వల్ల నీళ్ళ విరోచనాలు అవుతాయి. వీటి తో పాటు రక్త విరోచనాలు అవుతాయి. ఈ సీజన్ లోనే వైరల్ జ్వరాలు వస్తాయి. అందు వల్ల ఈ సీజన్ లో బయట ఆహారం తీసుకోవపోవటం చాల మంచిది. కాచి చల్లార్చి, వడబోసిన నీటినీ త్రాగడం ఉత్తమం. ఈ సీజన్ లో పీడించే జ్వరాలలో మలేరియా ఒకటి. జ్వరాలకు కారణమయ్యే ప్లాస్మోడియం పారన్న జీవినీ వ్యాపించే దోమ నీటి మడుగులు, నీరు నిలిచే వృద్ధి చెందుతుంది. దోమ కుట్టిన తరువాత తల నొప్పి, శరీరంపై దద్దుర్లు వస్తాయి. దోమ కుట్టడం వల్ల ప్లాస్మాడియా పరాన్న జీవి శరీరం లోకి ప్రవేశించి ఎర్ర రక్తకణాలపై ప్రభావం చూపుతుంది. ఇది జరిగిన 10 నుంచి 15 రోజుల లోపు తీవ్ర జ్వరం బారిన పడతారు. జ్వరం రోజు విడిచి రోజు వస్తుంది. మలేరియా రక్త పరీక్షలు చేయించి తగిన వైద్యం చేయించుకోవాలి. లేక పోతే ప్రాణ హాని కలిగించే ప్రమాదం ఉంటుంది.



**డయేరియా...:**

కలుషిత నీరు, ఆ ఎ ౕ ం ౕ ం తీసుకోవటం వలన డయేరియా వచ్చే ప్రమాదం ఉంది. దీని వల్ల వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి, అధిక దాహం వంటి ఇబంధులు ంా క ౕ ు ం డా తలెత్తుతాయి. వ్యాధి ఉ ం డా ల ం టే పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత శుభ్రత అవసరం, చేతులు శుభ్రంగా సబ్బు తో కడిగిన తర్వాత భోజనం చెయ్యాలి. మంచి నీటి వైపు లైన్ ద్వారా లీకేజీలతో నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి.

**డెంగ్యూ జ్వరం..:**

డెంగ్యూ జ్వరం దోమకాటు వల్ల వస్తుంది. హై పివర్, తల నొప్పి, కనుగుడ్లు వెనుక నొప్పి, కండరాల పట్టివేత శరీరం దద్దుర్లు వస్తాయి. ఈ జ్వరాన్ని ఎలిషా టెస్టు ద్వారా గుర్తించవచ్చు.

**చికెన్ గున్యా..:**

చికెన్ గున్యా దోమకాటు వల్ల వచ్చే జ్వరమే, ఉన్న ఉండి, జ్వరం వస్తుంది. చలి ఎక్కువగా వస్తుంది. తలనొప్పి, కీళ్ళ నొప్పులు, ఉంటాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గ కుండా మందులు, ఆహారం తీసుకోవటం ద్వారా తగించుకోవచ్చును.

**మలేరియా**....:

తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు, వచ్చినట్లు ఉండటం, మూత్రం, బాగా రంగు మారుతుంది,. ఇందులో ప్లాస్మోడీయం వైవాక్స్ తో పాటు ప్లాస్మాటిక్ పల్సిపారం మెదడు (సెరిబ్రల్ మలేరియా) సైతం ఇబ్బంది పెడుతుంది.అనే జ్వరం 14 రోజులు పాటు ఉంటుంది.

**టైఫాయిడ్**...:

ఈ జ్వరం నీరు, కలుషిత ఆహారం ద్వారా వస్తుంది, తీవ్ర జ్వరం, కడుపు నొప్పి, అజీర్తి లక్షణాలు వాతావరణం మార్పుల వలనే కనిపిస్తాయి.

డెంగ్యూ.. మలేరియా.. టైఫాయిడ్.. నివారిద్దాం :లిఅదనపు జిల్లా అడిషనల్ వైద్య అధికారి, డాక్టర్ ఆనంద్

వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు రావటంతో జ్వరాలు వస్తాయి. వర్షాల వలన నీటిలో దోమ వృద్ధి చెంది కొబ్బరి బొండాలు, పాత టైరులలో దోమలు పెరుగుతాయి. దోమ కుట్టిన తరువాత రకరకాల జ్వరాలు వస్తాయి. కావున ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చి వడబోసిన నీటినీ త్రాగాలి. రోడ్లపై ఉన్న బండ్ల వద్ద తినకూడదు. బోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు మందులు వాడాలి. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోని వ్యాదులను నివారిద్దాం.

# ఎల్లమ్మ ,మైసమ్మ ,పోచమ్మ ఆలయాల నూతన కమిటీ ఎన్నిక



కీసర, మేజర్ న్యూస్: (జులై 15 ):నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ,మైసమ్మ ,పోచమ్మ ఆలయాల నూతన కమిటీ ని సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మీసాల మల్లేష్ ,ఉపాధ్యక్షుడిగా పొడువల్ల శ్రీహరి ,ప్రధాన కార్యదర్శి గా మీసాల సురేష్ ,కోశాధికారిగా నల్లోల బాలకృష్ణ ,కార్యవర్గ సభ్యులుగా మీసాల భాస్కర్ ,ఎంకిరాల స్వామి ,పొడువల్ల ఈశ్వర్ ,మంచాల నర్సింగ్ రావు ,పొడువల్ల రవి , సీనియర్ సలహాదారులుగా మంచాల కృష్ణ ,మంచాల శ్రీనివాస్ ,బందెలా వెంకటేష్ ,మంచాల మహేందర్ లను ఎన్నుకున్నారు.

# అమ్మ మాట-అంగన్వాడి బాట



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూలై, 15):ఘట్కేసర్ మున్సిపల్ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ సక్కుబాయి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలు-9,1,2,3 పరిధిలోని బాలాజీ నగర్ లో టీచర్లు, సిబ్బంది, చిన్నారులు కలిసి అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సక్కుబాయి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఆటలపాటల విద్యతోపాటు పౌష్టికాహారం అందించనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎస్ సునీత, విజయలక్ష్మి, మంగా, రేణుక, ఆయమ్మలు, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కల్పిస్తే చర్యలు తప్పవు

● ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 15) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన మేడ్చల్ మార్ట్ లో తమ తమ అవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేయడానికి వచ్చిన వినియోగదారుల వాహనాలను జాతీయ రహదారి 44 పై పలు ఫిర్యాదులు రావడంతో వెంటనే స్పందించిన మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ సోమవారం ఉదయం సదరు నేషనల్ మార్ట్ యాజమాన్యంతో సంప్రదించి ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అవంతరాలు, ఇబ్బందులు కలిగిన సదరు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సంస్థ యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు.

# మైనార్టీ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి





యూసుఫ్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 15): తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో మైనార్టీ కాలనీలోకి పెద్ద ఎత్తున ప్రాజెక్టు నీరు వచ్చి చేరడంతో మురుగు కాలువ నుండి దుర్వాసన వెదజల్లు తున్న పలుమార్లు ఆర్డీవోకు వినతిపత్రం అందించిన సమస్య పరిష్కారం కావడం లేదని ఆ వార్డ్ మైనార్టీ యువకులు, పెద్దలు వాపోతు న్నారు. గతంలో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌కు మొరపె ట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదని యూసఫ్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి పాలన గాడి తప్పిందన్నారు. వర్షాకాలంలో నీరు నిలువ ఉండడంతో దోమల బెడత ఎక్కువై అనారోగ్యాల పాలు అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా తమ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కో రా ర ు. లే ని యె ు డ ల గ్రామంలోని ప్రజలం అందరము ఆర్డీవో కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అంగన్వాడిలో పిల్లలను చేర్పించండి: సిడిపిఓ ఉదయశ్రీ

● అంగన్వాడి కేంద్రాలలో చేరే పిల్లలకు విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తాం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 15) : అంగన్వాడి కేంద్రంలో పిల్లలను చేర్పించాలని సీడీపీఓ ఉదయ శ్రీ పిలుపునిచ్చారు. మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 20వ తేది వరకు నిర్వహించే అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించామని సీడీపీఓ ఉదయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లల పేర్లను నమోదు చేసి, వారిని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంతో వారి భవితకు పునాది బలపడుతుందని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చేరే పిల్లలకు విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి, టీచర్లు శివరాణి బాయి, ధనలక్ష్మిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.